Registered No. HSE/49. [Price : Rs.**2-00** Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 18] AMARAVATI, THURSDAY, 23RD MARCH, 2022.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd March, 2023.

### L. A. Bill No. 18 of 2023

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH STATE COMMISSION FOR SCHEDULED CASTES ACT, 2019.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1. (1) This Act may be called the Andhra Pradesh State Commission for Scheduled Castes (Amendment) Act, 2023. *Short Title and Commencement.*

(2) It shall come into force on such date as the Government may, by notification in the Official Gazette, appoint.

2. In the Andhra Pradesh State Commission for Scheduled Castes Act, 2019, in sub-section (1) of section 6, for the words "three years", the words "two years" shall be substituted and for the words "shall be eligible for re-appointment for a second term only", the words " further term may be extended for a maximum period of two years" shall be substituted. *Amendment of section 6.* *Act No. 9 of 2021.*

## STATEMENT OF OBJECTS AND REASONS

Government of Andhra Pradesh constituted the Andhra Pradesh State Commission for Scheduled Castes to safeguard the interests of the Scheduled Castes in the State of Andhra Pradesh as powers conferred under the Andhra Pradesh State Commission for Scheduled Castes Act, 2019. Section 6(1) thereof stipulates the term of office of Chairman and Member of the Commission wherein the term of the office is 3 (three) years.

The Government of Andhra Pradesh have decided to reduce the term of office of the Chairman and Member to "two years" instead of "three years" to give the opportunity to more persons belonging to Scheduled Castes from amongst persons of ability, integrity and having outstanding record of selfless service to the cause of justice for the Scheduled Castes to be appointed as Chairman and Members of the Commission.

Accordingly, after careful examination, the Government have decided to amend Section 6(1) of the Andhra Pradesh State Commission for Scheduled Castes Act, 2019 (Act No.9 of 2021).

The Bill seeks to achieve the above objective.

**MERUGU NAGARJUNA,**
MINISTER FOR SOCIAL WELFARE.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Andhra Pradesh State Commission for Scheduled Castes (Amendment) Bill, 2023 authorize the Government to issue notification to carry out the purposes of the Act.

The above provision of the Bill regarding Delegated Legislation is thus of a normal type and mainly intended to cover matters of procedure.

**MERUGU NAGARJUNA,**
MINISTER FOR SOCIAL WELFARE.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh State Commission for Scheduled Castes (Amendment) Bill, 2023 after it is passed by both the Houses of Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**MERUGU NAGARJUNA,**
MINISTER FOR SOCIAL WELFARE.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, మార్చి నెల, 23వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 18వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను చట్టము, 2019ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది,–

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది ప్రభుత్వము, అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను చట్టము, 2019లోని 6వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1)లో "మూడు సంవత్సరములు" అను పదములకు బదులుగా "రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను మరియు "రెండవ. విడతకు మాత్రమే పునర్నియామకమునకు అర్హత కలిగి ఉండవలెను" అను పదములకు బదులుగా "పదవీకాలాన్ని గరిష్ఠంగా మరొక రెండు సంవత్సరముల కాలావధికి పొడిగించవచ్చును" అను పదములను ఉంచవలెను. 6వ పరిచ్ఛేదమునకు సవరణ. 2021లోని 9వ చట్టము.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అనుసూచిత కులముల ప్రయోజనాలను పరిరక్షించుటకుగాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషనును ఏర్పాటు చేసినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను చట్టము, 2019 క్రింద అధికారములను ప్రదత్తము చేసినందున, దానిలోని 6(1) పరిచ్ఛేదము, కమీషను ఛైర్మన్ మరియు సభ్యుల పదవీకాలమును నిబంధిస్తున్నది. అందులో పదవీకాలము 3 (మూడు) సంవత్సరములుగా ఉన్నది.

కమీషను యొక్క ఛైర్మన్ మరియు సభ్యులుగా నియమించబడుటకుగాను అనుసూచిత కులముల వ్యక్తులలో నుండి సామర్థ్యము, నైతిక నిష్ఠ మరియు న్యాయమును అందించుటకుగాను నిస్వార్థమైన సేవ చేయడంలో విశిష్టమైన రికార్డును కలిగియున్న అనుసూచిత కులములకు చెందిన ఎక్కువ మంది వ్యక్తులకు అవకాశం కల్పించడానికి ఛైర్మన్ మరియు సభ్యుల యొక్క పదవీకాలమును "మూడు సంవత్సరములకు" బదులుగా "రెండు సంవత్సరములకు" తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించినది.

తదనుసారముగా, నిశితముగా పరిశీలించిన మీదట, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను చట్టము, 2019 (2021లోని 9వ చట్టము)లోని 6(1) పరిచ్ఛేదమును సవరించాలని ప్రభుత్వము నిర్ణయించినది.

ఈ బిల్లు పై లక్ష్యాన్ని సాధించుటకు ఉద్దేశిస్తున్నది.

మేరుగు నాగార్జున,
సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను (సవరణ) బిల్లు, 2023లోని ఖండము 1(2) ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకుగాను అధిసూచన జారీచేయుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిస్తున్నది.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

**మేరుగు నాగార్జున,**
సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి యొక్క ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**మేరుగు నాగార్జున,**
సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.